క్లుప్తంగా

సత్తెనపల్లి డివిజన్ ఆవిర్భావ దినోత్సవం



సత్తెనపల్లి: జిల్లాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా సత్తెనపల్లి డివిజన్ ఏర్పాటై ఏడాదైన సందర్భంగా పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ఆర్డీవో బీఎల్ఎన్ రాజకుమారి, సత్తెనపల్లి తహసీల్దార్ కె.నగేష్, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

శిలాఫలకాల ఏర్పాటుకు స్థల పరిశీలన



సత్తెనపల్లి: పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్‌లో సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే, మహాత్మా జ్యోతిబా పూలే శిలాఫలకాల ఏర్పాటుకు బీసీ సంక్షేమ సంఘ నాయకుల ఆధ్వర్యంలో స్థల పరిశీలన మంగళవారం చేపట్టారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ హాజరై శిలాఫలకాలు ఏర్పాటుకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘాల నాయకులు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి

సత్తెనపల్లి: పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలు బుధవారం ఉదయం జరుగుతాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు యాసారపు బాబు మంగళవారం తెలిపారు. వేడుకలకు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. పట్టణంలోని మున్సిపల్ కౌన్సిలర్లు, నియోజకవర్గం లోని నాలుగు మండలాల మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పోలీసుల అదుపులో మట్టితరలిస్తున్న వాహనాలు



నకరికల్లు: అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని గుండ్లపల్లి శివారులో అక్రమ మార్గంలో భారీగా మట్టిని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. రెండు పొక్లైలు, రెండు ట్రిప్పర్‌లు, రెండు ట్రాక్టర్‌లను సోమవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వాహనాలను పోలీస్‌స్టేషన్ వద్దకు తరలించారు. కాగా ఎస్‌ఐ పి.సురేష్‌ను వివరణ కోరగా మట్టి తరలింపు విషయమై ఇంకా కేసు నమోదు కాలేదని విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

మాజీ రాష్ట్రపతి ఏపీజె అబ్దుల్ కలాం విగ్రహా ఆవిష్కరణ



సర్గీయ మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్‌కలాం విగ్రహా ఆవిష్కరణ

క్రోసూరు: క్రోసూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆధిత్రి హౌసింగ్ ప్రైవేటు లిమిటెడ్ గుంటూరు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు మాజీ రాష్ట్రపతి సర్గీయ ఏపిజె అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. పాఠశాలలో అభివృద్ధి పనులు ఆధిత్రి సంస్థ డైరెక్టర్ కాంద్రు మైసూరు బాబు చేపట్టగా, ఆయన తండ్రి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కాంద్రు కాశియ్య సొంత ఖర్చులతో విద్యార్థుల స్ఫూర్తిదాత అయినటువంటి మాజీ రాష్ట్రపతి సర్గీయ ఏపిజె అబ్దుల్‌కలాం విగ్రహా ఏర్పాటు చేసి ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ఏ.రాఘవేంద్రరరావు మాట్లాడుతూ ఆధిత్రి సంస్థ వారు పాఠశాలకు రూ.9 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ మాదలశ్రీనివాసరావు, యేపూరినాగేశ్వరరావు, పందిటి వీరయ్య, అనుమాల పూర్ణ చంద్రరావు, బండారు మైసూరు, దుద్దులయోహాను తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో పౌరసంబంధాల శాఖ ఏర్పాటుచేసిన చాయాచిత్రప్రదర్శనశాలలో ఫొటోలను తిలకిస్తున్న మంత్రులు కారుమూరి, అంబటి, జిల్లా కలెక్టర్ శివశంకర్



నవోదయం కింద మంజూరైన వాహనాన్ని రిబ్బన్ కట్ చేసి ఆరంభిస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి, పక్కన మంత్రి కారుమూరి, కలెక్టర్ శివశంకర్, తదితరులు



కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఫుడ్‌కోర్టును ప్రారంభిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

ఏడాది పండుగ

పల్నాడు జిల్లా ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రం నరసరావుపేట కలెక్టరేట్‌లో మంగళవారం ప్రథమ వార్షికోత్సవ సభ జరిగింది. కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు, ప్రభుత్వ విప్‌లు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, ఎమ్మెల్సీ కేఏస్ లక్ష్మణరావు, జెడ్పీ చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా, పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, కలెక్టర్ శివశంకర్ లోతేటి, జేసీ శ్యాంప్రసాద్, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. –సాక్షి, నరసరావుపేట

సమష్టి కృషితో పని చేయాలి

- మంత్రి అంబటి రాంబాబు
- ప్రభుత్వ లబ్ధిని సమర్థవంతంగా తెలియచేయాలి
- 11,12 వార్డుల గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల సమావేశం



మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: రాష్ట్ర ప్రభుత్వం గత మూడేళ్లలో చేసిన మేలును ప్రజలకు సమర్థవంతంగా తెలియచేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణ పరిధిలోని 11,12 వార్డుల పరిధిలోని సచివాలయ స్థాయిలో మంగళవారం నిర్వహించిన గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల శిక్షణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశానికి సచివాలయాల కన్వీనర్ల మండల జెసీఎస్ ఇన్‌చార్జ్ కొణతం స్వాతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు అందరు సమష్టిగా రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ప్రభుత్వ వ్యవస్థలో సచివాలయాలు, వలంటీర్లు, శాశ్వత వనరుల కల్పన ఎంత ముఖ్యమైనవో అలాగే వైఎస్సార్ సీపీ బలోపేతానికి, ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లడానికి వలంటీర్లతో కలిసి గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల వ్యవస్థే ముఖ్యమన్నారు. క్షేత్ర స్థాయిలో పటిష్టమైన వ్యవస్థ ఉందని మీరందరూ చిత్తశుద్ధితో పనిచేయాల్సి ఉందన్నారు. మీ పని తీరుతోనే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరించి వారి సెల్ ఫోనుకు, గోడకు జగనన్న నువ్వే మా నమ్మకం స్టిక్కర్లను అంటించాలన్నారు. గత పరిపాలనకు, ప్రస్తుత పాలనతో పోల్చిన కరపత్రం చదివి వివరించి వారికి కరపత్రాలు ఇచ్చి రావాలన్నారు. ప్రజా మద్దతు పుస్తకంలో ప్రశ్నలను చదివి వారి సమాధానాలను టిక్ చేసుకోవాలన్నారు. ప్రతి కార్యకర్త క్రియాశీలకంగా పని చేయాలని విజయమే అంతిమ లక్ష్యంగా కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హసంతి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, కౌన్సిలర్లు లోకా కళ్యాణి, గుజ్జర్లపూడి సతీష్, వార్డు నాయకులు లోకా మాధవ, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, తదితరులు ఉన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తు'

నకరికల్లు: పేదల కోసం...చేతివృత్తుల వారి కోసం.. మహిళల కోసం...నిరాశ్రయుల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలే ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేస్తాయని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి అన్నారు. మండలంలోని చల్లగుండ్ల, చీమలమర్రి గ్రామాల్లోని సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు, వలంటీర్లకు మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలు పొందిన యువత, సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు జగనన్న నువ్వే మా నమ్మకం అని నినదిస్తున్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా, కులమతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధిచేకూరిందన్నారు. నవరత్నాల ఫలాలు పొందిన వారందరూ జగనన్నకు తోడుగా నిలుస్తారని అన్నారు. శిక్షణ పొందిన సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు, వలంటీర్లు ఈనెల 7వతేదీ నుంచి 14 వరకు ఇంటింటికి వెళ్లి జగనన్నే మా భవిష్యత్తు కిట్‌ను పంపిణీ చేయాలన్నారు. జగనన్న నువ్వే మా నమ్మకం స్టిక్కర్‌లను గోడలకు, సెల్‌ఫోన్లకు అంటించాలన్నారు. ప్రతిఒక్కరూ 82960 82960 నంబర్‌కు మిస్‌డ్ కాల్ ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సొసైటి అధ్యక్షులు కావేటి రామారావు, మేడికొండ మస్తాన్‌రెడ్డి, మేడికొండ రామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు అంజిరెడ్డి, తిరుమలశెట్టి సాంబయ్య, కోటిరెడ్డి, రామాంజినేయులు, అరవా నాగేశ్వరరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే అన్ని వర్గాల సంక్షేమం

సత్తెనపల్లి: బడుగు, బలహీనవర్గాలతో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే పార్టీ ఒక్క వైఎస్సార్ సీపీ మాత్రమేనని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ సత్తెనపల్లి రూరల్ మండల అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు అన్నారు. సత్తెనపల్లి మండలం నందిగం-1, నందిగం-2, లక్కరాజు గార్లపాడు, కంటిపూడి, అబ్బూరు సచివాలయాల పరిధిలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్ల సమావేశంలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పురుషోత్తమరావు మాట్లాడుతూ ఈ నెల ఏడు నుంచి 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమం ఇంటింటికీ నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో సత్తెనపల్లి శాసనసభ్యుడు, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న, అందజేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరిగి వారు అందుకున్న లబ్ధిని మరొక సారి గుర్తు చేస్తూ కాసేపు ఆ కుటుంబాల వారితో గడపాలని సూచించారు. సమావేశంలో వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, మండల నాయకులు షేక్ ఎలవర్తిపాటి ఇస్మా, సందెపోగు శ్యాంసన్, చిలుకా జయపాల్, ఇపరాపట్నం యమునా బొబ్బిలి, కళ్ళం రాధాకృష్ణారెడ్డి, జంగా చంద్రశేఖర్ రెడ్డి, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ఉన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి



మాట్లాడుతున్న పురుషోత్తమరావు

ఇంటింటికీ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించండి

సత్తెనపల్లి: పట్టణంలో ఇంటింటికీ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించాలని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు కోరారు. పట్టణంలోని 7వ సచివాలయంలో 7,8 వార్డుల గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చల్లంచర్ల మాట్లాడుతూ ఈనెల 7 నుంచి చేపట్టనున్న 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపు నిచ్చారు. ప్రతి సచివాలయంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం అన్నారు. సమావేశంలో జెసీఎస్ ఇన్‌చార్జి కొణతం స్వాతి, పార్టీ నాయకులు దేవరశెట్టి రవికుమార్, రేపూడి రవితేజ, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, తదితరులు ఉన్నారు.

పీహెచ్‌సీలో ఆశ కార్యకర్తల సమావేశం

ముప్పాళ్ళ: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. సమావేశంలో పీహెచ్‌సీ వైద్యులు పీ.రమాదేవి, జయకృష్ణప్రవీణ పాల్గొని గర్భిణులను గుర్తించి వారికి అవసరమైన అన్ని రకాల పరీక్షలు సకాలంలో నిర్వహించేలా చూడాలని, వారంతా పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వం అందించే సేవలను ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ అంజనేయులు, సూపర్‌వైజర్లు పీటర్‌డామియేన్, జోస్పిన్‌రాణి, భవానికుమారి, నాగమల్లేశ్వరరావు, ఆయా గ్రామాల ఏఎన్ఎమ్‌లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

దమ్మాలపాడులో ఫ్యామిలీ పిజీషియన్ కార్యక్రమం....

మండలంలోని దమ్మాలపాడు గ్రామంలో ఫ్యామిలీ పిజీషియన్ కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు పి.రమాదేవి పాల్గొని 144 మందికి వైద్యసేవలందించారు. అంగన్‌వాడీకేంద్రంలోని చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఎంపీపీపాఠశాలలోని విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి మందులను అందించారు. కార్యక్రమంలో ఎమ్‌ఎల్‌హెచ్‌పీ రహమున్నీసా, సూపర్‌వైజర్ పీటర్‌డామియేన్, జోస్పిన్‌రాణి, ఏఎన్ఎమ్‌లు, ఆశ, అంగన్‌వాడీకార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారులు క్షేత్ర ప్రదర్శన

రాజుపాలెం: మండలంలోని ఇనిమెట్లలో గల వరి పొలాల్లో మంగళవారం వ్యవసాయాధికారులు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో పల్నాడు జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన అధ్యయన కర్త, శాస్త్రవేత్త డాక్టర్ సీహెచ్ వర ప్రసాద్, పల్నాడు జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం డీడీఏ ఎమ్ శివకుమారి కలిసి వరి పంట పొలాలను పరిశీలించారు. వరి పైరు ఇంకా పాలుపోసుకునే దశలో ఉందని, పది రోజుల క్రితం కురిసిన వడగళ్ల వానకు వరిలో బ్యాక్టీరియల్ ఆకు ఎండు తెగులు సోకిందని తెలిపారు.

మాట తప్పని ముఖ్యమంత్రి వైఎస్ జగన్

రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి



ఇళ్ళపట్టాలు అందిస్తున్న మంత్రి కారుమూరి, మంత్రి అంబటిరాంబాబు

దమ్మాలపాడు(ముప్పాళ్ళ): ఇచ్చిన హామీలతో గద్దె నెక్కి తర్వాత మోసం చేసే వ్యక్తి చంద్రబాబు అయితే, మాట తప్పకుండా ప్రతి ఇంటి వద్దకే పాలనను అందిస్తూ ప్రతి కుటుంబంలోను సభ్యుడిగా మారి, ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకునే వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు అన్నారు. మండలంలోని దమ్మాలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనం, పాఠశాలలోని అదనపు తరగతి గదులను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుతో కలిసి మంగళవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మంత్రి కారుమూరివెంకటనాగేశ్వరరావు మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి చంద్రబాబు పసుపు కుంకుమ పేరుతో రూ.4,800 కోట్ల రూపాయలు పౌరసరఫరాలశాఖ నిధులు దుర్వినియోగం చేశాడన్నారు. ఇప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ అప్పులను తీరుస్తున్నారన్నారు. మోసపూరిత హామీలతో అందరినీ మోసం చేసిన నయవంచకుడు చంద్రబాబు అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి అత్యంత సన్నితంగా ఉండే సహచర మంత్రి అంబటిరాంబాబు ది కష్టపడే తత్వమని, సహచరులతో హాస్యంగా మాట్లాడినా, అసెంబ్లీలో ప్రతిపక్షాలపై విరుచుకుపడినా ఆయనకే సాధ్యమన్నారు. నియోజకవర్గంలో అంబటిరాంబాబు ని గెలిపించి మరలా జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలన్నారు. రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటిరాంబాబు మాట్లాడుతూ పరిపాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి పాలనను, అధికారాన్ని వికేంద్రీకరణ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కే దక్కిందన్నారు. చంద్రబాబు అబద్ధాలకోరు, రుణమాఫీ చేస్తానని చెప్పి అన్ని వర్గాల వారిని మాయ చేశారన్నారు. ముఖ్యమంత్రి న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా, చిత్తశుద్ధితో పారదర్శకంగా పాలన చేస్తున్నారని, మీరంతా మరలా ఆశీర్వదించాలన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కలిసి వచ్చినా ముఖ్యమంత్రి జగన్ ను ఓడించే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదన్నారు. ముందుగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం గ్రామసచివాలయభవనాన్ని మంత్రులు ప్రారంభించారు. అర్హులైన ఏడుగురు లబ్ధిదారులకు ఇళ్ళపట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మారూరిపద్మ, జెడ్పీటీసీ శిరిగిరిచంద్రకళ, సత్తెనపల్లి మార్కెట్ యార్డు చైర్మన్ పెండెంబాబురావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయలరాజనారాయణ, మహిళానాయకురాలు డా.గీతా హాసంతి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కళ్ళంశివరామిరెడ్డి, ఎంపీటీసీ కళ్ళంసరోజిని, వైఎస్సార్ సీపీ నాయకులు ఎమ్‌జెఎమ్‌రామలింగారెడ్డి, శిరిగిరిగోపాలరావు, రెండెద్దులవెంకటేశ్వరరెడ్డి, బద్దిగంజగన్నాథరెడ్డి, శివారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఏరియా వైద్యశాలకు ల్యాండ్ లైన్ ఫోన్, లైటింగ్ బోర్డులు



వైద్యశాల ఎదుట ఏర్పాటు చేసిన లైటింగ్ బోర్డ్

సత్తెనపల్లి: పట్టణంలోని ఏరియా వైద్యశాలకు అవసరమైన ల్యాండ్‌లైన్ ఫోన్, వైద్యశాల అందరికీ తెలిసేలా లైటింగ్ బోర్డులు వైద్యశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేశారు. వైద్యశాలలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు కొత్త రామకృష్ణ మాట్లాడుతూ వైద్యశాలకు ల్యాండ్ లైన్ ఫోన్ అవసరమని అత్యవసర కేసులు వచ్చినప్పుడు డ్యూటీ డాక్టర్ రూమ్ లో ఈ ఫోన్ ఏర్పాటు చేయడం వల్ల వీలైనంత సమాచారం పొందవచ్చని, అదే విధంగా ఎమర్జెన్సీ కేసులు విషయంలో సాధారణ ప్రజలు కూడా ఫోన్ చేసి వివరాలు అడగడానికి అనువుగా ఉంటుందన్నారు. ఫోన్ నంబర్ : 086412 32213. అదే విధంగా వైద్యశాల అభివద్ధి కమిటీ మొదలైనప్పటి నుంచి వైద్యశాల అని తెలియ చేసే విధంగా నేమ్ బోర్డ్స్ లేకపోవడం వల్లన గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే రోగులు కొంత ఇబ్బందిగా ఉందని తెలియ చేయడంతో పట్టణానికి చెందిన బాలాజీ స్వీట్స్ అధినేత తెంటు బాలాజీ సహకారం కోరగా ఆయన వెంటనే స్పందించి సుమారు రూ. లక్ష విలువ గల లైటింగ్ బోర్డ్స్‌ను ఏర్పాటు చేశారని వారికి వైద్యశాల అభివృద్ధి కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేస్తున్నామన్నారు.

జగన్ పాలనలో ఇంటింటా సంతోషాలు

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

అచ్చంపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రతి ఒక్కరు సంతోషాలతో ఉన్నారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి స్థానిక వాగొడ్డు, నూతన ఎస్సీ కాలనీలలో ఆయన ఇంటింటికి తిరిగి కాలనీ వాసులను ఆప్యాయంగా పలుకరించారు. సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ కరపత్రాలను పంపిణీ చేశారు. ఎవరికి ఎంత లబ్ధిచేకూరిందో వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అవ్వలు, తాతలకు వచ్చే జనవరి నుంచి పింఛన్ రూ.3వేలు వస్తుందన్నారు. మళ్లీ వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. సంక్షేమ, అభివృద్ధి రెండు కళ్లలా పాలన కొనసాగుతుందని, ప్రతిఒక్కరు ఆనందంగా ఉండాలన్నదే జగనన్న లక్ష్యమన్నారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంచినీళ్ల ఇంటింటికి ఇవ్వబోతున్నామని చెప్పారు. ప్రతి వీధిగి సైడు కాలువలు నిర్మిస్తామని, పక్కా రోడ్లు వేస్తామని చెప్పారు. ప్రతి పక్షాలవాళ్లు ప్రలోభాలు పెడతారని, వారి మాటలు నమ్మోద్దొని, ఇప్పుడు అందే సంక్షేమ పథకాలను పోగొట్టుకోవద్దని హితవుచెప్పారు. గత మూడున్నరేళ్ల ఎంత అభివృద్ధి జరిగింది గతంలో ఎంత అభివృద్ధి జరిగిందో బేరుజు వేసుకోవాలని చెప్పారు. ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణా నాయక్, వైస్ ఎంపీపీ గంగసాని బాబు, గ్రామ సర్పంచ్ కంబాల వీరబాబు, వ్యవసాయ యూనివర్శిటీ మాజీ డైరెక్టర్ నెల్లూరి చంద్రబాబు, సొసైటీ అధ్యక్షుడు రామిశెట్టి చిన్నయల్లమందయ్య, జెడ్పీ స్కూల్ కమిటీ చైర్మన్ మొగిలి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ జాని, బీసీ సేన కన్వీనర్ బీరువాల జాని, మైనారిటి నాయకులు కమల్‌సైదా పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ యువకుడి మృతి

నకరికల్లు: రోడ్డుప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతున్న యువకుడు మంగళవారం మృతిచెందినట్లు ఎస్‌ఐ పి.సురేష్ తెలిపారు. నకరికల్లు సమీపంలోని జంగాల కాలనీకి చెందిన మల్లా విజయరాజు (27) ఈనెల 26వతేదీన ద్విచక్రవాహనంపై వెళ్తూ అదుపుతప్పి పడి గాయాలపాలయ్యాడు. నరసరావుపేటలోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్సపొందుతూ మంగళవారం మృతిచెందినట్లు తెలిపారు. ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

ప్రజాప్రతినిధులతో సత్‌సంబంధాలు కలిగి ఉండాలి

జెడ్పీ సీఈఓ మోహనరావు



బల్లకట్టు రేవులను పరిశీలిస్తున్న సీఈఓ మోహనరావు

అచ్చంపేట: ప్రజా ప్రతినిధులతో సత్‌సంబంధాలు కలిగి ఉండాలని, ప్రజల యెడల జవాబుదారి విధానంతో మెలగాలని జెడ్పీ సీఈఓ జె.మోహనరావు సూచించారు. మంగళవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయాలన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులతో సమావేశమైనారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచుల యెడల గౌరవ భావం కలిగి ఉండాలన్నారు.

పడవ, బల్లకట్టు రేవుల పరిశీలన...

అనంతరం ఆయన మాదిపాడు, పుట్లగూడెంలలోని బల్లకట్టు, పడవ రేవులను పరిశీలించారు. ప్రభుత్వం పలు మార్లు బల్లకట్టు, పడవలకు బహిరంగ వేలం నిర్వహిస్తూ ఎవరు ముందుకు రాకపోవడానికి కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగారెడ్డికి సత్కారం



లింగారెడ్డిని సత్కరిస్తున్న న్యాయవాదుల

సత్తెనపల్లి: బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మారూరి లింగా రెడ్డిని మంగళవారం బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు సత్కరించారు. రెండోసారి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వవడమే కాక మంగళవారం ఆయన జన్మదినం కావడంతో కేక్ కట్ చేసి పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏపీపీ బగ్గి నరసింహారావు, మాజీ ఏపీపీ కన్నెధార హనుమయ్య, న్యాయవాదులు దాసరి జ్ఞానరాజ్‌పాల్, దివ్వెల. శ్రీనివాసరావు, రాజవరపు. నరసింహారావు, ఎం.ఏడుకొండలు, గంగూరి.అజయ్ కుమార్, ఎస్.సీతయ్య, జె.విజయ్ కుమార్, తదితరులు, ఉన్నారు.